పనులు కల్పించడంలో అధికారులు విఫలం

జిల్లా వ్యవసాయ సంఘం ఉపాధ్యక్షుడు ఎల్లయ్య

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : నౌపడ పంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారని ఉపాధి కార్మికులు తెలిపారు. మంగళవారం నౌపడలోని కర్రి వీధి మండపం వద్ద జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షులు కొల్లి ఎల్లయ్య ఉపాధి కార్మికులను కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గతేడాదిలో పనిచేసిన 3 వారాల బిల్లులు ఇప్పటివరకు అందించలేదని తెలిపారు. అంతేకాకుండా నౌపడ పంచాయతీలో సుమారు 400 మంది కూలీలకు పనులు కల్పించలేదని చెప్పారు. అదే పంచాయతీలో సీతానగరం, జగన్నాధపురం, కూర్మనాథ పురం, పాలవానిపేట లో పనులిచ్చి నౌపడలో ఇవ్వడం లేదని తెలిపారు. అంతేకాకుండా జాబ్ కార్డు మంజూరు చేయాలంటే ఫీల్డ్ అసిస్టెంట్ లు వందల రూపాయలు నగదు డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. మూడు రోజుల నుంచి ధర్నా చేస్తున్న కనీసం ఉపాధి హామీ అధికారులు వచ్చి మాగోడు వినడం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఫీల్డ్ అసిస్టెంట్ల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంపై కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ పథకాన్ని వలసల నివారణకు ప్రభుత్వం తీసుకొచ్చిందని, నిరుపేదలకు ఉపాధి కల్పించే పథకాన్ని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నీరుగారిస్తుందని దీన్ని పోరాటాల ద్వారా కాపాడుకోవాలని అన్నారు. కూలీల సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోలని, బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయానికి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహంతి రాజు, ఉలాస దేవా, వాకాడ యర్రన్న, కర్రీ సన్యాసమ్మ, తిప్పాన అప్పలరాజు పలువురు మహిళలు తదితరులు ఉన్నారు.

భూ కబ్జాలు అడ్డుకోవడంలో అధికారులు విఫలం

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీతో పాటు గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్న భూ కబ్జాలు అడ్డుకోవడంలో అధికారం విఫలమయ్యారని పలాస నియోజకవర్గం జనసేన నాయకులు డాక్టర్ దుర్గారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాస జిలుగురుమెట్టను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస నెమలినారాయణపురం పరిధిలో జాతీయ రహదారి అనుకొని జిలుగురుమెట్ట దాదాపు 1.56 ఎకరాల కొండ పోరంబోకు భూమిని కబ్జాదారులు కబ్జా చేసి చదును చేసిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. జిరాయితీ స్థలంలో కలిపేసి ప్లాటులుగా వేసి అమ్మకానికి సిద్ధం చేశారన్న విషయం తెలిసిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. జిలుగురుమెట్ట వెదురు చెట్లుతో దట్టంగా ఉండేదని, ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న పర్యాటక ప్రాంతం ఇలా కబ్జాకు గరవ్వడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చోద్యం చేస్తున్నారే తప్పా అరికట్టడం లేదని దుయ్యబట్టారు.

ప్రజా సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయం

మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-మందస: ప్రజా సంక్షేమమే వైసీపీ ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం మండల హరిపురంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గడప గడప కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరిపురంలో నూతనంగా స్థాపించిన జూనియర్ కళాశాలను ప్రారంభించారు. అలాగే జగనన్న కాలని లేఔట్ పనులకు భూమి పూజ, చెత్త సంపద తయారీ కేంద్రంను ప్రారంభించారు. కార్యక్రమలో ఎంపిపి డొక్కరి దానయ్య, జెడ్పిటిసి సవర చంద్రమ్మ, ఎంపిడివో తిరుమలరావులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలతో దినదిన గండం

విశాలాంధ్ర-కవిటి: భానుడి ప్రతాపం ఆపై విద్యుత్ కోతలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు మంగళ వారం మండలంలోని రాజపురం సబ్ స్టేషన్ వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గత కొద్ది నెలల నుండి గృహ వినియోగదారులకు విద్యుత్ ఛార్జీలు తరచూ పెంచుకోవస్తున్నారని అన్నారు.ఈ తరుణంలో ప్రజలకు చార్జీల మోత గుదిబండల తయారయిందని మండి పడ్డారు. అలాగే అనధికార విద్యుత్ కోతలతో ప్రజలు వేసవి ఎండల వడగాల్పులతో ఉక్క పోతకు గురవుతున్నారని వృద్ధులు, చిన్నారులు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు.తక్షణమే నిరంతరాయంగా విద్యుత్ అందజేసి, పెరిగిన విద్యుత్ ఛార్జీలు తగ్గించి ప్రజలకు ఆర్థిక భారం నుండి ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పొందల కృష్ణారావు, బెందాళం రమేష్, మణి చంద్ర ప్రకాష్, కోర్రాయి వాసు యాదవ్,బాసుదేవ్ రౌలో, చిన్నబాబు, భీమ రౌలో, లోల్ల శ్రీనివాస్, బెందాళం తిరుమల రావు, సనపల కామేష్, భావన సీతారామమూర్తి నాయుడు, తమరాల హరినాథ్, భావన కామేష్, పి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల సంక్షేమ సారథులు : సీఈసీ మెంబర్

విశాలాంధ్ర-జలుమూరు: వలంటీర్లు సంక్షేమ సారథులను వైసీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ అన్నారు. జలుమూరు మండలం లింగాలవలస, టి. లింగాలపాడు, జోనంకి సచివాలయాల్లో సన్మానించారు. సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వలంటీర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, సర్పంచ్ జి. వి. రమణి, మండల సలహాదారుడు పైడి విఠలరావు, తదితరులు పాల్గొన్నారు.

రెండు సచివాలయాల కార్యదర్శులపై డీఎల్పీఓ విచారణ

విశాలాంధ్ర-పొందూరు : మండలంలో కోటిపల్లి, తాడివలస పంచాయతీల కార్యదర్శులపై మ మంగళవారం శ్రీకాకుళం డిఎల్పీవో ఆర్. గోపిబాల విచారణ చేపట్టారు. కోటిపల్లి సర్పంచ్ టి. సుధారాణి, తాడివలస పంచాయతీ సర్పంచ్ మునెమ్మ ఆయా కార్యదర్శులపై జిల్లా కలెక్టర్కు ఇచ్చిన పిర్యాదు మేరకు ఈ విచారణ చేపట్టారు. కోటిపల్లి కార్యదర్శి రాజశేఖర్ పంచాయతీ ఇంటిపన్నులు సేకరించి సొంతానికి వాడుకున్నట్లు సర్పంచ్ సుధారాణి ఇచ్చిన పిర్యాదు మేరకు సచివాలయంలో సర్పంచ్ సమక్షంలో విచారణ చేపట్టారు. వల్లం టీర్లనుంచి కార్యదర్శి రాజశేఖ ర్నుంచి వివరాలు సేకరించారు. నివేదికను తయారు చేసారు. తాడివలస కార్యదర్శి వెంకట రావు విధులకు సక్రమంగా హాజరుకావడంలేదని, ప్రోటోకాల్ పాటించడం లేదని సర్పంచ్ ఇచ్చిన పిర్యాదుమేరకు విచారణ జరిపారు. నివేదికలను జిల్లా పంచాయితీ అధికారికి అందించనున్నట్లు తెలిపారు. ఈయనతో పాటు, మండల పరిషత్ కార్యాలయి ప్రష్లో ముర్లకు ఉన్నారు.

టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి మండలం రావివలస సబ్ స్టేషన్ దగ్గర విద్యుత్ ఛార్జీలు, విద్యుత్ కోతలు మీద టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ జగన్ రెడ్డి లూటీ, అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై రూ 57,188 కోట్ల భారాలు మోపారని, క్విడ్ ప్రోకోలక్ ప్రభుత్వ విద్యుత్ సంస్థల్లో వాటి సామర్థ్యం మేరకు ఎందుకు విద్యుత్ ఉత్పత్తి చేయడం లేదని జగన్ బినామీ ప్రైవేట్ విద్యుత్ సంస్థల వద్ద కమీషన్ కు అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేస్తున్నారు అని జగన్ రెడ్డి ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంపుతో వినియోగదారులపై పడిన బారాలు రూ.17,093 కోట్లు పడింది అని, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో లోటును అధికమించి కోతలు లేని 24 గంటల విద్యుత్ ను పంపిణీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని దేశంలో మొదటిగా ఆసియాలోనే అతి పెద్ద అల్ట్రా మెగా సోలార్ పవర్ ప్లాంట్ను కర్నూల్లో స్థాపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని అన్నారు. కోతలు లేని కరెంటు ఇవ్వాలని పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, నందిగాం మండల అధ్యక్షులు పినకాన అజయ కుమార్, కోటబొమ్మాలి మండల అధ్యక్షులు బోయిన రమేష్, సంత బొమ్మాలి మండల అధ్యక్షులు, జీరు భీమారావు, ఎల్. ఎల్ నాయుడు, హనుమంతు రామకృష్ణ, కోళ్ల లవకుమార్,మల్లా బాలకృష్ణ, పోలాకి చంద్రశేఖర్, మట్టా పురుషోత్తం, వెలమల కామేశ్వరరావు, వెలమల విజయలక్ష్మి, రెడ్డి అప్పన్న, మామిడి రాము, ఇప్పిలి జగదీష్, పంగ ఆసిరినాయుడు, మెండ దమయంతి, కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, కోళ్ల కామేష్, రేయ్యి ప్రీతీష్ చంద్ర, బడే జగదీష్, నర్తు కృష్ణ రావు, కొంకి భుజంగరావు, దాసరి వాసు,గుండ లక్ష్మణ రావు, పట్ట సింహాచలం, పల్లి రాంబాబు, కోట సంతోష్, చల్ల జగ్గారావు,కొన్ని ప్రసాదరావు, సలాన కృష్ణారావు, మాదిన లోకనాథం, పోలాకి షణ్ముఖ రావు, ధవల రామచంద్రరావు, మెట్ట చంద్ర రావు,కొన్ని గిరి, మక్కా శంకర్ రెడ్డి,దల్లి ప్రసాద్ రెడ్డి,బెహర ఖాళీ, గురబెల్లి బాలకృష్ణ, గుజ్జురు సత్య నారాయణ, పరపటి చిన్నాయరెడ్డి, సబ్బి జానికి రామ్, కుజ్జా తాతయ్య, తూలుగు మహేష్, మదన్ గౌడ్, బొడ్డేపల్లి లచ్చు, గండేటి భీమారావు, సంపతి రావు భాస్కర్, తెలగవలస అప్పన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

25న జగనన్న ఆణిముత్యాలు

విశాలాంధ్ర-పలాస: కాశీబుగ్గ ఉన్నత పాఠశాల ఆవరణలో పలాస నియోజకవర్గం పరిధిలో గురువారం 10 గంటలకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పలాస మండల విద్యాశాఖాధికారి సి.హెచ్.శ్రీనివాసరావు తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం చేయడంతో పాటు నగదు పురస్కారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ముఖ్యఅతిధిగా పాల్గొంటారని, కనుక ఇంటర్మీడియట్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరుకావాలని కోరారు.

ఆర్థిక సాయం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం బైపల్లి గ్రామానికి చెందిన మద్దు భాస్కరరావు ఉపాధి కోసం వైజాగ్లో పెయిటింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి పడిపోయి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు ఆమె భార్య చాందినికి వైజాగ్ వెళ్లి 70వేల రూపాయలు ఆర్థిక సాయం అంద జేశారు. కార్యక్రమంలో కోనెరు కామేశ్వరరావు, తెప్పల సింహాచలం, బొంపల్లి శ్రీనులు పాల్గొన్నారు.

ఆదిత్యుని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-అరసవల్లి : ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని మంగళవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాల కృష్ణారావు కుటుంబసమేతంగా దేవాలయంనకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి శ్రీ స్వామి వారి జ్ఞాపికను ఆలయ ఈవో వి. హరి సూర్య ప్రకాష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ప్రోటోకాల్ జడ్జి కె. రాణి, ఎస్సిఎస్టి జడ్జి ఎం ఎస్ ఫణి కుమార్, ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ జడ్జి పి.భాస్కర్రావు, ఆలయ సూపరింటెండెంట్ కె. వెంకటేశ్వరరావు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్చార్జీల పెంపుపై టీడీపీ నిరసన

విశాలాంధ్ర-సోంపేట : రాష్ట్రంలో పెరిగిన కరెంటు కోతలు, విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ మంగళవారం స్థానిక 32 కెవి విద్యుత్ సబ్స్టేషన్ వద్ద టీడీపీ నేతలు, కార్యకర్తలు నిరసనలు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దిల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్, మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు, టీన ఆనందరావు, రెల్ల శ్రీను,చిత్రాడ శేఖర్, ఇప్పిలి అప్పలస్వామి, దుర్గాశి మాధవరావు, శిలగాన గణపతి,రాఘవదాస్, దున్న జోగారావు, కీళ్ల ఈశ్వరరావు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి : ఏఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-నరసన్నపేట: జిల్లా మత్తు పదార్థాల నియంత్రణకు పోలీస్, ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి, కొన్న శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో గుట్కా గంజాయి, ఖైనీ తదితర మత్తు పదార్థాలు వ్యాపార కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని, దీనివలన అనేక మంది యువత చెడు వ్యసనాల బారిన పడి ప్రాణాలు పోగుట్టుకుంటున్నారని తెలిపారు. జిల్లాలో అనేక మండల సరిహద్దుల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, యువతను చెడు వ్యసనాల నుండి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు, ఎస్.సాంబశివరాజు, ఎం.శ్యామ్ పాల్గొన్నారు.

దళిత భూ సమస్యలు పరిష్కరించాలి

మంత్రి డా.సీదిరికి శిరిమామిడి గ్రామస్తులు వినతి

విశాలాంధ్ర-మందస: సోంపేట మండలం శిరిమామిడి గ్రామ దళితుల భూ సమస్యలపై రాష్ట్ర పాడి పరిశ్రమ, మత్స్యశాఖ మంత్రికు జె.ఎ.సి జిల్లా మహిళా కన్వీనరు చీర రాజేశ్వరి, మందస షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం రాజేశ్వరి మాట్లాడుతూ ఎస్.సి లాండ్ సీలింగ్ భూములు 1978లో దళితులకు ఇచ్చిన భూములకు కొంతమంది అక్రమంగా ఆక్రమణలకు పాల్పడుతున్నారని, దీనిపై చాలా సార్లు కలెక్టర్, ఆర్డీవోలకు, మందస తహశీల్దార్కు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని అన్నారు. ఈ సమస్యపై దళితులకు న్యాయం జరిగినంత వరకు పోరాటం చేస్తామన్నారు. మంత్రిని కలిసే వారిలో పొన్నంగి వసంతరావు, ఇప్పిలి చంద్రశేఖర్లు పాల్గొన్నారు.

పేటలో బీజేపీ జెండా ఎగరాలి

జిల్లా ఇంఛార్జ్, ఎన్.విజయానందరెడ్డి

విశాలాంధ్ర-నరసన్నపేట : నియోజకవర్గంలో బిజేపి జెండా ఎగురవేయాలని, దీని కోసం ప్రతీ బిజేపి కార్యకర్త అలుపెరుగని పోరాటాలు చేయాలని బిజేపి జిల్లా ఇంఛార్జ్, ఎన్.విజయా నందరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బండివీధిలో స్వర్ణకారుల భవనంలో జిల్లా బిజేపి కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు, బిర్లంగి ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇంఛార్జ్, విజయానందరెడ్డి మాట్లాడుతూ భారత దేశ ప్రధాని, నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల్లో సాధించిన విజయాల గూర్చి వివరించారు. అలాగే రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పైన ఛార్జీషీట్ తదితర విషయాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బూత్ కమిటీలు, మండల కమిటీలతో సమీక్షా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా పార్లమెంటరీ కన్వీనర్, పూడి తిరుపతిరావు, కన్వీనర్, సాగి విశ్వనాధన్, బిజేపి పూర్వ అధ్యక్షులు, అట్టాడ రవిబాబ్జీ, ఎస్సీ మోర్చా అధ్యక్షులు, దువ్వార రాజ్కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాలకు నగదు పురస్కారం : ఎం.ఈ.ఓ.

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో చదువుకుంటూ తుది పరీక్షలలో నియోజక వర్గస్థాయిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందిస్తూ, జగనన్న ఆణిముత్యా లుకు సత్కరిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి దుప్పల రామారావు తెలిపారు. స్థానిక ఎం.ఆర్.సి.లో మంగళవారం జరిగిన ప్రధానోపాధ్యా యుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 25వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక శారదా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేస్తున్న ఈ కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి స్థానిక శాసన సభ్యులైన తమ్మినేని సీతారాం ముఖ్యఅతిథిగా పాల్గొని, నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను, వారి తల్లిదండ్రు లను ఉపాధ్యాయులను ఈ కార్యక్రమంలో సత్కరిస్తున్నందున, నియోజకవర్గస్థాయి నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, ప్రతినిధులు, హాజరయ్యేటట్లు చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ ఆదేశానుసారం నాడు-నేడు పనులు మంజూరైన పాఠశాలలు జూన్ నెల స్కూలు ప్రారంభం నాటికి పనులు పూర్తిచేయాలని, మండల విద్యా సంక్షేమాధికారైన ఏ.పి.ఎం. పైడి కూర్మారావు మరియు ఏ.ఈ. రామారావు ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ పేడాడ ప్రభాకర్ రావు, పొందూరు మండల విద్యాశాఖ అధికారి పి.రామరాజు తో పాటు అన్ని హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శరత్బాబు మృతి తీరని లోటు

ఇస్కఫ్ రాష్ట్ర సమితి సంతాపం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: విలక్షణ నటుడు, వెండితెరపై ఒక వెలుగు వెలిగిన సినీ దిగ్గజం శరత్ బాబు మృతి చిత్ర పరిశ్రమకు తీరని లోటని భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) రాష్ట్ర సమితి తరుపున అధ్యక్షుడు టి.యస్.సుకుమారన్, ప్రధాన కార్యదర్శులు కె.రాజశేఖర్, సనపల నర్సింహులు ఒక ప్రకటనలో అన్నారు. చదువు కున్న రోజుల్లో శ్రీకాకుళం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వార్షికోత్సవంలో "వాపస్" నాటకంలో నిరుద్యోగ యువకుడిగా శరత్ బాబు వేసిన పాత్ర రక్తి కట్టించిందన్నారు. శరత్బాబు నటించిన మొదటి చిత్రం "రామరాజ్యం"తో మొదటి విజయం అందుకొని నటునిగా తెలుగు చిత్ర సీమపై కీర్తి ప్రతిష్టలు పొందారన్నారు. హీరోగా, సహాయ నటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్గా, ప్రతి నాయకునిగా ఇలా ఏపాత్ర వేసినా, నటనలో ఒదిగిపోయి .250 చిత్రాలకు పైగా నటించారు. శరత్బాబు కుటుంబ సభ్యులకు ఇస్కఫ్ తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మందక్రిష్ణ పర్యటన విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పలాస : ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణమాదిగ ఈ నెల 28న జిల్లాలో పర్యటిస్తున్నారని, ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్పిఎస్ జిల్లా కో కన్వీనరు లోపింటి తేజేశ్వరరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం కాశీబుగ్గలో పలాస నియోజకవర్గం పరిధి వికలాంగులు, మహిళలు ఆధ్వర్యంలో సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 28వ తేదీ ఉదయం శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వికలాంగులతో ధర్నా మరియు ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ వద్ద అనాధ ఆశ్రమను సందర్శిస్తారని అన్నారు. అనంతరం 3 గంటలకు డాక్టర్ అంబేద్కర్ భవన్లో జిల్లా వికలాంగుల సమావేశం నిర్వహిస్తామని తెలి పారు. కార్యక్రమంలో వరపు చిన్నసుబ్బారావు, ఉర్నాన అప్పలరాజులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళిలో టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండల పరిషత్ మోడల్ పాఠశాల లో టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి సంబంధించిన మెటీరియల్ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు అందజేశారు. అలాగే 1వ తరగతి విద్యార్థులకు పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ, భవాని, రజని, తదితరులు పాల్గొన్నారు.

పరాయి పంచన... గ్రామ సచివాలయ పాలన!

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రంలోని గ్రామ సచివాలయ పరిపాలన పరాయి పంచన కొనసాగుతుంది. గ్రామ సచివాలయ పరిపాలన వ్యవస్థ తీసుకువచ్చి మూడేళ్లపైగా అవుతుంది. జలుమూరు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయ శాశ్వత భవన నిర్మాణ పనులు పూర్తి కాలేదు. దీంతో గ్రామ సచివాలయ ఉద్యోగులు చల్లవానిపేట-శ్రీముఖలింగం రోడ్డు పక్కన ఉన్న ఓ భవనంలో విధులు నిర్వహిస్తున్నారు. అరకొరగా ఉన్న భవనంలో విధులు నిర్వహించేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

విద్యాశాఖ అధికారులు చెప్పేదొకటి, చేసేదొకటి!

- ప్రమోషన్లు బదిలీలు ఒకదాని తర్వాత మరొకటి చేస్తామన్న విద్యాశాఖ మాట మరిచిందా
- రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) నాయకులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి ఈనెల 17న ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ మంత్రి, విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇటీవల జరిపిన చర్చల్లో ఇచ్చిన హామీలకు భిన్నంగా షెడ్యూలు జారీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఎస్టీ యూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పడాల తమ్మి నాయుడు, ఎస్వీ రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాశాఖ గతంలో చెప్పిన విధంగా ముందు ఎంఈఓ 2 పోస్టు, జడ్పిహెచ్ఎం గ్రేడ్ 2 లు ద్వారా ప్రమోషన్ ఇచ్చి, ఏర్పడ్డ ఖాళీ స్థానాలకు, గ్రేడ్ 2 హెచ్ఎంలుగా స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించి, పదోన్నతి పొందిన స్కూల్ అసిస్టెంట్లు ఖాళీలకు, ఎస్జీటీ ఉపాధ్యాయలు ద్వారా పదోన్నతులు కల్పించినట్లయితే మొత్తం బదిలీకి దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులకు ఖాళీలు వ్యాక్యూమ్ పెరిగి ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. బదిలీ ఉత్తర్వులు నెంబరు 47 లో సెక్షన్ 10 ఎఫ్ ప్రకారం ప్రతీ క్యాడర్లో జిల్లా యూనిట్గా మంజూరైన పోస్టుల సంఖ్య నుండి పనిచేస్తున్న ఉపాధ్యాయుల సంఖ్య తీసివేయగా మిగిలిన పోస్టుల సంఖ్యను జిల్లా వ్యాప్తంగా కేటగిరీల వారీగా బ్లాక్ చేయడం బదిలీల ను పరిమితం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తుందన్నారు. బ్లాక్ చేసిన పాఠశాలల స్థానాలను అక్రమ సిఫారసు బదిలీలకు ఆస్కారమిచ్చే విధంగా ఉందన్నారు. ఇటీవల ఉపాధ్యాయ సంఘాలతో చర్చించినప్పుడు 117 జీవో ద్వారా రీ అపోర్షన్ అయిన ఉపాధ్యాయులు ఐదు లేదా ఎనిమిది సంవత్సరాలు పూర్తికాకుండా తప్పనిసరి బదిలీ అయినట్లయితే వారికి గత పాఠశాల కేటగిరీ పాయింట్లు, స్పెషల్ లేదా ప్రిఫరెన్స్ పాయింట్లు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడు ఉత్తర్వుల్లో గత బదిలీల్లో స్పెషల్ లేదా ప్రిఫరెన్షియల్ పాయింట్లు వాడుకున్నట్లయితే ఆ పాయింట్లను రీస్టోర్ చేస్తూ ప్రస్తుత పాఠశాల కేటగిరీ పాయింట్లు ఇవ్వడం కుదరదని ఉత్తర్వుల్లో పేర్కొనడం పెద్ద తప్పిదం అన్నారు. పాత కొత్త స్టేషన్ల పాయింట్లు కలిసి 8 సంవత్సరములకు సీలింగ్ పెడితే బాగుంటుందని తెలిపారు.ప్రభుత్వానికి సజావుగా బదిలీలు జరిపే ఉద్దేశం లేదని, ఉంటే ఇలాంటి లోపభూయిష్టమైన ఉత్తర్వులు పై ఉపాధ్యాయ సంఘాలతో తక్షణమే జీవో నెంబర్ 47 పై చర్చిలో జరిపి, ఇచ్చిన హామీల ప్రాప్తికి సవరించాలని డిమాండ్ చేరారు.గతంలో లీకులు ఇచ్చిన లీకులకు విరుద్ధంగా ఉత్తర్వులు ఉండడాన్ని ఆక్షేపించారు. గత సంవత్సర కాలంగా ఉపాధ్యాయుల మనోభాలను దెబ్బతీస్తూ మానసిక ఆవేదనలకు గురిచేయడాన్ని ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు.

ప్రజాప్రగతి సారథి సీఎం జగన్ : మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-జలుమూరు/సారవకోట: ప్రజల ప్రగతికి పటిష్టమైన పునాదులు వేసి సంక్షేమాన్ని అందిస్తున్న సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి చరిత్ర సృష్టించారని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఆయన మంగళవారం సాయంత్రం సారవకోట మండలం అలుదు పంచాయతీ మాకివలస నుంచి జలుమూరు మండలం నగిరికటకం వరకు 10.5కి.మీ పొడవున రూ.10 కోట్లు నాబార్డ్ నిధులతో నిర్మాణం చేపట్టిన రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ నేతృత్వాన ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు అవుతోందన్నారు. ఈ నాలుగేళ్ల ముందు, తర్వాత పరిపాలనలో మార్పులు చూడండి. జగన్ లాంటి ముఖ్యమంత్రి ఉంటే ఎంత మంచి జరిగిందో చూడండని అన్నారు. మీ గ్రామంలో జరిగిన మార్పులు చూడండని చెప్పారు. జగన్ తన పాదయాత్రలో భాగంగా మన దగ్గరకు వచ్చినప్పుడు ఏం చెప్పారో అవన్నీ చేసేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. హామీల నెరవేర్చడాని జగన్ నిరంతరం కృషి చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జగన్ వెనుకడుగు వెయ్యరు. మీరు హాయిగా బ్రతికేందుకు,సమాజంలో మీ స్థాయి పెంచేందుకు కృషి చేసిన,చేస్తున్న ఈ ప్రభుత్వానికి మరోసారి మీరు అండగా ఉండాలి అని కోరారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులకు లంచం ఇవ్వకుండా ఏ పనీ జరిగేది కాదు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నిష్పక్షపాతంగా పథకాలు అర్హులైన అందరికీ అందుతున్నాయన్నారు.

సీఎం జగన్ ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతున్నారన్నారు. నయా పైసా ఖర్చు లేకుండా,అవినీతి లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా జగన్ పాలన అందిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో వలంటీర్లు సేవలు అభినంద నీయమన్నారు. అందుకే వలంటీరుకు వందనం పేరిట ప్రభుత్వం తరుపున వారికి సన్మానం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు చేరుకునే క్రమంలో నిరంతరం పరిశ్రమిస్తున్న మిగిలిన వారందరికీ కూడా అభినందనలని అన్నారు. అనంతరం సారవకోట మండలం కిన్నెరవాడ సచివాలయం పరిధి తొగిరి లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉపాధి మేట్‌లపై ఆధారపడొద్దు : డ్వామా పీడీ

విశాలాంధ్ర-హిరమండలం: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు మేట్‌లపై ఆధారపడొద్దని డ్వామా పిడి జీ.వి చిట్టీ రాజు అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయ అవరణంలో ఉపాధి హామీ సామజిక తనిఖీ ప్రజా వేదిక దుమ్మా పిడి చిట్టీ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి చిట్టీ రాజు మాట్లాడుతూ ఫిల్డ్ అసిస్టెంట్‌లు చక్కగా పనిచేసుకోవాలని మేట్‌లు మస్టర్లు పనికివస్తున్నవారికి వేస్తున్నారలేక రాని వారికి వేస్తున్నారోచూసుకోవాలని ఆదేశించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో 2022 ఏప్రిల్ నుంచి 2023మార్చి నెల వరకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా రూ.10,25,60,263 ఖర్చు అయ్యిందని ఈ సందర్భంగా సిఆర్‌పిలు వెల్లడించారు. ఫిల్డ్ అసిస్టెంట్‌లు పని కొలతల్లో తేడాలు వద్దని, పని జరుగు ప్రదేశానికి వెళ్ళాలని, పనికిరాని వారికి వేతనాలు చెల్లించవద్దని ఈ సందర్భంగా ఆదేశించారు. ఈనెల 8వ తేది నుంచి 22వ తేది వరకు సిఆర్‌పిలు సోషల్ అడిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు ఏవీ సురేష్ ఎపిడి రాదా, డివిఓ లవ రాజు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎస్ వెంకటేశ్వరరావు, పి ఆర్ జె ఈ ఈ నర్తు భాస్కర్‌రావు, ఏపీఓ ఎ.శ్రీనివాస్‌రావు 6గురు సిఆర్పీలు, ఎస్‌ఆర్పీలు కె.వెంకట్‌రమణ, కె.మన్మథరావు, సర్పంచ్ డి సుందరమ్మ,ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వజ్జ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, పలాస మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వజ్జ బాబూరావు నివాసంలో మంగళవారం బాబూ రావు జన్మదిన వేడుకులను ఘనంగా నిర్వహించారు. బాబూరావు కేక్ కట్ చేశారు. ఆయన కు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీ నాయకులు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్.చంద్రమౌళి, ఆర్.ప్రసాదరావు, జగదీష్ పండాలు పాల్గొన్నారు.

ప్రజావసరాలు గుర్తించి పనిచేసే ప్రభుత్వం వైసీపీ

- రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు
- పూసర్లపాడులో గ్రామ సచివాలయ భవనం ప్రారంభం

విశాలాంధ్ర-గార: ప్రజావసరాలు గుర్తించి పని చేసే ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అని రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. రూ.40 లక్షల అంచనా విలువతో నిర్మించిన శాలిహుండం-2 (పూసర్లపాడు) సచివాలయ భవనాన్ని రెవెన్యూ మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిర్మించిన పరిపాలన భవనం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఇక్కడ పనిచేసే ఉద్యోగులు మరింత సమర్థ వంతంగా పని చేసే అవకాశం లభించనుందని, వైఎస్సార్ కాంగ్రెస్ నేతృత్వాన ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్ళు అవుతోందన్నారు. ఈ నాలుగేళ్ల ముందు, తర్వాత పరిపాలనలో మార్పులు చూడాలని, జగన్ లాంటి ముఖ్యమంత్రి ఉంటే ఎంత మంచి జరిగిందో చూడాలని, గ్రామంలో జరిగిన మార్పులు, గతంలో మాదిరిగా మండల కార్యాల యానికి వెళ్లకుండా, గ్రామంలోనే మీకు అన్నీ అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. గతంలో చాలా మంది చెప్పారు. చెప్పినవేవీ జరగలేదు. కానీ మేము మాత్రం ఇచ్చిన హామీల మేరకు పనిచేస్తున్నామని, రానున్న రోజుల్లో సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్‌లు జరగనున్నా యన్నారు. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే ఆటో మ్యుటేషన్ జరుగుతుందని, ఆ పద్ధతి కూడా తీసుకు వస్తున్నామన్నారు. గ్రామాలలో సమగ్ర భూ సర్వేలు జరిగి సుమారు 100 ఏళ్ళు అవుతుందని, ఇన్నేళ్లుగా ఇన్ని ప్రభుత్వాలు మారాయి కానీ ఒక్క సీఎం కూడా ముందుకు అడుగులు వేయలేదని, కానీ సీఎం జగన్మోహన్ రెడ్డి అలా కాదని సర్వే విషయమై వెనుకంజ వేయ లేదని మీరు ఓటు వేసి గెలిపించిన జగన్ ఇవన్నీ చేస్తున్నారని, సర్వే అనంతరం హద్దు రాళ్ళు వేసి మీకు అందిస్తున్నా రన్నారు. సుమారు 12 వేల కోట్లు ఖర్చు చేసి, 32 లక్షల మందికి ఇంటి పట్టాలు ఇస్తున్నామని, 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఎక్కడైనా పేదవాడి కోసం ఎకరా భూమి కొనుగోలు చేశారా ? అని ప్రశ్నించారు. కానీ జగన్ తన పాదయాత్రలో భాగంగా మన దగ్గరకు వచ్చినప్పుడు ఏం చెప్పారో అవన్నీ చేసేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని, హామీల నెరవేర్పునకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి మరోసారి మీరు అండగా ఉండాలని విన్నవిస్తున్నానన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులకు లంచం ఇవ్వకుండా ఏ పనీ జరిగేది కాదు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నిష్పక్షపాతంగా పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ గోండు రఘురాం, ఎమ్మార్వో రామారావు, సర్పంచ్ అరవల కలపన, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ గోండు కృష్ణ, అరవల రామకృష్ణ, యాళ్ల నారాయణ, కొయ్యనా నాగభూషణ్, ముంజేటి కృష్ణ, మార్పు పృథ్వి పీస గోపి, పీస శ్రీహరి, సుగ్గు మధు రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

మీరు కోరిన ఒక్క అవకాశంకు న్యాయం చేయండి : నగర అధ్యక్షులు వెంకటేష్



విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : వైసీపీ చేస్తున్న ప్రజా సంక్షోభ పాలనకు నాలుగేళ్లు గడిచాయని, ఇప్పటికైనా ఈ ఆఖరి సంవత్సరంలో అన్ని వర్గాలకు సంతోషపాలన అందించాలని, మీరు కోరిన ఒక్క అవకాశంకు న్యాయం చేయాలనీ నగర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్ హితవుపలికారు. ఆయన మంగళ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. వైసీపీ కోరిన విధంగా ఆ పార్టీకి ఒక్క అవకాశమే ప్రజలు ఇచ్చారని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో భారీ మెజారిటీ తో గెలిపించి అధికారంలోకి తేవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు వైసీపీ చెప్పిన మాయ మాటలు నమ్మి విశ్వాసంతో ఒక్క అవకాశం ఇవ్వాలని ఓదార్పు యాత్రలో అన్ని వర్గాల ప్రజలను వేడుకొని, నమ్మిస్తే రాష్ట్ర ప్రజలు అదే నిజమని నమ్మి ప్రేమాభిమానాలతో 2019 ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించారని అప్పటి నుండి ఈ నాలుగేళ్ల ప్రజలకు బాదుడే బాదుడని, వైసీపీ అయితే తమ కోరిక తీర్చుకొని ఈ నాలుగేళ్లలో అధికారం అండతో అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని తమను నమ్మి ఓట్లేసి గెలిపించిన ప్రజలను అన్ని రకాలుగా పీడిస్తూ నట్టేట ముంచిందన్నారు. మహిళకు ఎంతో మేలు చేకూర్చే మద్య పాననిషేధం హామీ తుంగలో తొక్కి దానిపైనా అప్పు తెచ్చి మహిళలను మోసం చేసారని ఇంత కంటే ఘోరం, మాట తప్పడం, మడమ తిప్పడం ఉంటుందా! అని ప్రశ్నించారు. ఇక ఆస్తి పన్ను భారీగా పెంచి ఇటు భవన సొంత యజమానులకు, అద్దె కు ఉండే వారికీ ఆర్థిక బాధలు కల్పించిందని, ఎవరు, ఎక్కడ చూడని, వినని చెత్త పై పన్ను వేసి ప్రజలను తీవ్ర ఇక్కట్లకు గురిచేస్తోందన్నారు. ఇక కరెంట్ చార్జీలు ప్రతీ నెలా పెంచుకుంటూ పోతూ, విపరీతంగా వేలాపాలా లేకుండా గంటల తరబడి కరెంట్ కోతలు విధిస్తూ మండుటెండలలో ప్రజలను, ముఖ్యంగా చంటి బిడ్డలు గగ్గోలు పెట్టిస్తుంద న్నారు. వైసీపీ కోరిక మేరకు ఒక్క ఛాన్స్ ఇచ్చారని, ఇక తెలుగుదేశం పార్టీకి అధికారం అప్పచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వెంకటేష్ తెలిపారు.

అయ్యో... చిట్టి తల్లి

- పెరిగిపోతున్న బాల్య వివాహాలు
- 16 ఏళ్ళలోపే గర్భిణులుగా మారుతున్న చిట్టి తల్లులు
- బిడ్డలను భారంగా భావిస్తున్న తల్లిదండ్రులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : అల్లారు ముద్దుగా పెంచుకున్న ఆడబిడ్డను 15ఏళ్లలోపే గుండెలపై కుంపటిలా భావిస్తున్నారు తల్లిదండ్రులు. శుక్రవారం పట్టింది మా ఇంటికి మహాలక్ష్మి అంటూ అనురాగాలు పంచిన వారు అభంశుభం తెలియని వయసులోనే ఇంటి గడప దాటిస్తున్నారు. ఆటపాటలను చిదిమేస్తూ.. పదిహేనేళ్లకే కూతురి మెడలో బరువు బాధ్యతల తాళి వేసి ఆటబొమ్మగా మార్చేస్తున్నారు. చివరకు స్నేహితులతో, చదువుల తో తీపి చూడాల్సిన పదహారేళ్ల ప్రాయం... పురుటి నొప్పులు తాళలేక తూలిపడుతోంది. తల్లి ఒడిలో సేదతీరాల్సిన ఆడబిడ్డ తనే ఓ బిడ్డకు తల్లిగా మారుతోంది. చిన్ని గుండెల్లో అకాశమంత వేదనను మౌలినంగా భరిస్తోంది.

60 శాతం గర్భిణీలు 16 ఏళ్ళలోపే...: ప్రతిరోజు ఆసుపత్రిలకి వచ్చే గర్భిణీల్లో 70శాతం మంది 16 ఏళ్ళలోపువారని డాక్టర్లు చెబుతున్నారు. తక్కువ వయస్సులో గర్భం దాల్చటం వల్ల చివరకు ప్రాణాలే పోగొట్టుకుంటున్నారు. తక్కువ వయసులోనే వివాహం చేసుకొని గర్భం దాల్చటం వల్ల రక్తహీనత సమస్య, అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. మరి కొంత మందికి అబార్షన్లు అవుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. 16ఏళ్లలోపు గర్భం దాల్చటం వల్ల కొంత మంది పిల్లలు తక్కువ బరువుతో జన్మిస్తున్నారు. మరికొంత మందికి నెలలు నిండకుండానే శిశువులు పడుతున్నారు.

టీనేజ్ ప్రెగ్నెన్సీకి కారణాలు... : ప్రభుత్వం నిర్దేశించిన కనీస వివాహ వయసు చట్టం పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదు. ఎదిగిన ఆడపిల్ల ఇంట్లో ఉంటే భారమని తల్లిదండ్రులు భావించటం వల్లే చిన్నవయసులోనే వివాహాలు చేస్తున్నారు. కొంత మంది తల్లిదండ్రులు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల ముందుగా ఆడ పిల్లను గడప దాటిస్తున్నారు. ముందస్తుగా పెళ్లిళ్లతో అనర్థాలనే విషయాలపై తల్లిదండ్రులకు అవగాహన లేకపోవడమూ, మరి కొందరు ఆచారాలు, కులకట్టు బాట్లు పేరుతో 15 ఏళ్లకే పిల్లల మెడలో తాళి బరువు వేస్తున్నారు.

టీనేజీ గర్భాలతో తల్లీ, బిడ్డకు ప్రమాదం : కోటబొమ్మాళి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన వారిలో చాలా మందికి చిన్నవయసులోనే పెళ్లిలు చేయటం వల్ల త్వరగా గర్భం దాలుస్తున్నారు. కానీ వారికి పిల్లల్ని ఎలా పెంచాలనే కనీస అవగాహన ఉండడంలేదు. బాల్య వివాహాలతో పుట్టబోయే బిడ్డకు, తల్లికి ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తు తున్నాయి. తల్లిదండ్రులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. మైనార్టీ తీరకుండా పిల్లలకు పెళ్లిళ్లు చేయవద్దు.

- డాక్టర్ ఎం. సుధారాణి, ఆసుపత్రి సూపరెండెంట్, కోటబొమ్మాళి.

బాధుడే బాధుడుకు టీడీపీ దర్నా

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : నగర్ కార్పొరేషన్ పరిధి స్థానిక జీటీ రోడ్‌లో గల విద్యుత్ కార్యాలయం దగ్గర విద్యుత్ చార్జీల భారీ పెంపును, హద్దులేని కరెంట్ కోతలను నిరసిస్తూ శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మి దేవి పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు బదుడే-బాదుడు అని కమిషన్ల కోసం కృత్రిమ కొరత సృష్టిస్తూ బహి రంగ మార్కెట్లో అధిక ధరలకు వేలకోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారన్నారు. "సెకీ" ఒప్పందం ద్వారా 20వేల కోట్లు భారం విద్యుత్ వినియోగదారులపై వేస్తున్నారని లక్ష్మి దేవి తెలియజేశారు. 2014 లో 22.5 మి. యూనిట్ల లోటుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రస్థానం మొదలైందని, 9,529 మెగవాట్ల సామర్థ్యాన్ని చంద్రబాబు నాయుడు ప్రభుత్వ 2018 నాటికి 19,080 మెగావాట్లకు పెంచి, వైసీపీ ప్రభుత్వానికి మిగులు విద్యుత్ అందించారన్నారు. గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 10వేల మెగావాట్ల అదనపు విద్యుత్ సామర్థ్యం పెంచారని విద్యుత్ ఇతర రాష్ట్రాలకు అమ్మే స్థాయికి ఎదిగారని, నాడు కరెంటు కోతలు లేవని, ధరలు కూడా పెంచలేదని, వైసీపీ ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచింది లేదని, కరెంటుకోతలు బాగా పెరిగాయని పరిశ్రమాలకు పవర్ హాలిడేస్ ప్రకటించారని తెలిపారు. కార్యక్రమంలో నగర్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ మరియు డివిజన్ ఇంచార్జ్‌లు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

జీడి పిక్కలకు మద్దతు ధర ప్రకటించాలి

మండల సమావేశం తీర్మానం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: జీడి పిక్కలకు మద్దతు ధర కోసం ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లాలని, 80కేజీల బస్తా 12వేల రూపాయలకు ప్రభుత్వం కొనుగోలు చేసి ఉద్దానం జీడి రైతులను ఆదుకోవాలని మెట్టూరు ఎంపిటిసి కె.సుందరమ్మ కోరారు. మంగళవారం వజ్రపుకొత్తూరు ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో ఈశ్వరమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ ఉద్దానం జీడి రైతులు పండిస్తున్న జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే 80కేజీల బస్తా 12వేల రూపాయలకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపివికి, మండల అధికారులను కోరారు. వంశధార కాలువ పనులు పూర్తి చేసి ఖరీఫ్ సీజ్‌లో రైతులకు సాగునీరు అందించాలని సర్పంచ్ భాస్కరరావు కోరారు. కార్యక్రమంలో ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, వైస్ ఎంపిపి వంక రాజు, మండల విప్ తిర్రి గుణావతి, ఎంఆర్‌వో అప్పలస్వామి, సర్పంచ్ గూడ గిరిజ, వడ్డి కరుణాకర్, కె.భాగ్యవతిలు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ శిలాఫలకం ధ్వంసం

విశాలాంధ్ర-మందస : మండలం హరిపురం గ్రామంలో జగనన్న కాలనీ శిలాఫలకాన్ని గుర్తు తెలియని దుండగులు సోమవారం రాత్రి ధ్వంసం చేశారు. ఈ సంఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అభివృద్ధిని చూసి ఓర్వ లేక ఇటువంటి సంఘటనకు కొంతమంది పాల్పడుతున్నారని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో శిలాఫలకం ధ్వంసమైన ప్రాంతాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.తిరుమలరావు, సర్పంచ్ కె.పురుషోత్తం పరిశీలించారు. నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు.

దాహమో... రామచంద్రా...

- మూగజీవుల దీనస్థితి... తాగునీటి తొట్టెలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : దాహమో రామ చంద్రా అంటూ మూగవానరాలు విలవిలలాడి పోతున్నాయి. వానరాలు ఏకంగా షాపుల్లో దూరి నీటి బాటిల్స్ ఎత్తుకొచ్చి తమ దాహం తీర్చుకొంటున్నాయి. ఓ వానరాలు మంగళవారం కోటబొమ్మాళి మండల కేంద్రంలోగల అయ్యప్పస్వామి ఆలయం రోడ్డులో ఓ కూల్‌డ్రింక్ షాపులోని దూరి వాటర్ బాటిల్ ఎత్తుకుపోయి పక్కనే ఉన్న పాఠశాల లోకి వెళ్ళి తన దాహం తీర్చు కుంది. అలాగే మండల కేంద్రంలో పలువురు ఆవులను పెంచుతున్న యజమానులు ఆవులను ఉదయం వాటిని విడిచిపెడితే మళ్ళీ సాయంత్రానికి అవి ఇంటికి చేరుతాయి. ఈ మధ్యలో అవి ఎలా ఉన్నాయన్నది వారికి అనవసరం. దీంతో ఈ ఎండకు ఎక్కడో ఓ చెట్టునీడకు చేరి సైతం దాహార్తితో విలవిలలాడిపోతున్నాయి. వీటికి శ్రీరామచంద్రుడే వాటి దాహం తీర్చాలి. కోటబొమ్మాళి మండలంలో మంగళవారం 80 డిగ్రీల సెల్సియస్ వేడి తీవ్రత నెలకొంది. గుంపులు గుంపులుగా అవులు సంచరిస్తున్నాయి. ఆవులు సైతం మేతదాహం కోసం వెంపర్లాడుతున్నాయి. యాజమానలు గాలికి వదిలి వేస్తున్నారు. కనీసం మూగ జీవుల తప్పిక తీర్చాల్సిన బాధ్యత పశుసంవర్థకశాఖాధికారులపై ఉంది. ఇప్పటికైనా పంచాయతీ, పశుసంవర్థకశాఖ అధికారులు స్పందించి మూగ జీవుల సౌకర్యార్థం నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

శ్రీముఖలింగేశ్వరుని కళ్యాణ మహోత్సవాలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-జలుమూరు: మండలం శ్రీముఖలింగంలోని ముఖలింగేశ్వరుని కల్యాణ మహోత్సవాలు ఈనెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఈవో పి.ప్రభాకరరావు తెలిపారు. దశమి నుంచి పౌర్ణమి వరకు వారాహి సహిత శ్రీముఖలింగేశ్వర స్వామి కల్యాణోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 30న రాత్రి 7 గంటలకు ధ్వజారోహణం, 31న స్వామి వారి కళ్యాణం రాత్రి 7 గంటలకు నంది వాహనంపై స్వామివారి బ్రహ్మోత్సవం నిర్వహిస్తారు.

లింగ నిర్ధారణ నేరం

విశాలాంధ్ర-కాశీబుగ్గ : లింగ నిర్ధారణ నేరమని, లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠినంగా చర్యలు ఉంటాయని పలాస ఆర్డీవో టి.సీతారామ్మూర్తి హెచ్చరించారు. పలాస ఆర్డీవో కార్యాలయంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం 1994 అమలు తీరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడ భ్రూణ హత్యలు అరికట్టడానికి, దేశంలో క్షీణిస్తున్న లింగ నిష్పత్తిని అరికట్టడానికి లింగ ఎంపిక పద్దతులను ఆడ, మగ తెలుసుకోవడం నేరమన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లో బర్త్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, అంగన్వాడీ వైద్య సిబ్బంది సమన్వయంతో అభార్షన్ రక్తహీనతపై దృష్టి పెట్టి పరీక్షలు జరపాలని కోరారు. సామాజిక, వ్యక్తిగత విలువలు తెలియజేసి సరైన నడవడికతో సమాజాన్ని ముందుకు తీసుకు వెళ్లవలసిన అవసరముందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ట్రైనింగ్ డాక్టర్ ఎం.ఎ అంబరీష్, గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, ఆర్డీవో సిబ్బంది ఎస్.కరుణమ్మ, వి.సునంద, విజయకుమార్ పాల్గొన్నారు

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన ఏపీ బీసీ న్యాయవాదుల సంఘం ప్రతినిధులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి గోపాలకృష్ణను ఏపీ బీసీ న్యాయవాదుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆగూరు ఉమా మహేశ్వర రావు, చౌదరి లక్ష్మణరావు శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు అభినందించారు. మంగళవారం వారు శ్రీకాకుళం లోని ఆర్ అండ్ బి అతిధి గృహంలో కలిశారు. ఈసంద్భంగా న్యాయమూర్తి శ్రీకాకుళం జిల్లాతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. న్యాయమూర్తిని కలిసిన వారిలో న్యాయవాదులు బివి రమణ, బొత్స సుదర్శన్ తదితరులు ఉన్నారు.

యువత క్రీడల పట్ల ఉత్సాహం చూపాలి

విశాలాంధ్ర-ఆమదాలవలస: యువత క్రీడల పట్ల ఉత్సాహం చూపిన నాడు శారీరక దారుఢ్యం మెరుగు పడుతుంది అని వైఎస్ఆర్ సీపీ నాయకులు సువ్వారి గాంధీ అన్నారు. ఆమదాల వలస మండలం చీమలవలస గ్రామంలోజిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ 10వ తేదీ నుండి 23వరకు నిర్వహించడం జరిగింది. ఆటల్లో గెలిచిన వారికి బహుమతులు అందించేందుకు మంగళవారం టోర్నమెంట్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో యువత క్రీడలపై దృష్టి సారించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని ఆర్జించాలని అన్నారు. ఆముదాలవలస కీర్తి ప్రతిష్టలను క్రీడా ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత వెయిట్ లిఫ్టర్ మల్లేశ్వరి, శైలజ, లకు దక్కుతుందన్నారు. రెండు వారాలుగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో 24 జట్లు పాల్గొన్నాయి. రాగోలు జట్టు ప్రథమ స్థానంలో నిలవగా, ద్వితీయ స్థానంలో చీమలవలస కాలనీ, చీమలవలస గ్రామ యువత తృతీయ స్థానంలో నిలిచారు, క్రికెట్ లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న పేడాడ వైకుంటరావు మాట్లాడుతూ క్రీడాకారులకు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కలిగి ఉంటాయి అన్నారు. బగాదినేతాజీ, గురుగుబెల్లి రాజశేఖర్ సర్పంచ్ సనపల చల్లన్నాయుడు, రామకృష్ణ, సుధాకర్, రామకృష్ణ కనిమెట్ట మాజీ సర్పంచ్ కింతలి జగన్నాధం, కే.రమేష్, ఎన్ రామకృష్ణ, బి.సాయి గురుగుబెల్లిరాజు, క్రీడాకారులు, వైస్సార్సీపీ నాయకులు పాలొగొన్నారు.

వాలంటీర్ల సేవలు వెల కట్టలేనివి

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన వాలంటీర్ల వ్యవస్థలో వాలంటీర్లు చేస్తున్న సేవలు వెల కట్టలేనివని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. మంగళవారం 10, 12 వార్డుల పరిధిలో సచివాలయంలో వాలంటీర్లకు శాలువ కప్పి చైర్మన్ గిరిబాబు సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ ప్రతి 50 ఇళ్లకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాలంటీర్లు ప్రజలకు అనేక రకాలు సేవలు అందిస్తున్నారని, వీరి సేవలు వెల కట్టలేమన్నారు. కార్యక్రమంలో పోతనపల్లి హరి, ఆర్.ఐ అప్పలస్వామి, వార్డు కౌన్సిలర్లు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేత నౌపడ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : నౌపడ జూనియర్ కాలేజీ మైదానంలో నిర్వహిస్తున్న బొంగు రాజారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో నౌపడ ఎఫ్‌సిసి జట్టు విజేతగా నిలిచింది. మే6 నుంచి నిర్వహిస్తున్న ఈ టోర్నీలో 36 జట్లు పాల్గొన్నాయి. మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో నౌపడ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 92 పరుగులు చేసి సున్నా పల్లి జట్టు 80 పరుగులకే కట్టడి చేశారు. విజేతలకు బొంగు రాజారెడ్డి తనయుడు హర్షవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా మొదటి బహుమతి ట్రోఫీతో పాటు రూ.20000 నగదు, రెండవ బహుమతి ట్రోఫీతో పాటు 15000 నగదు అందజేశారు. మేన్ అఫ్ ది సిరీస్ సున్నాపల్లి జట్టు సభ్యుడు నవీన్ కు, మేన్ అఫ్ ది మ్యాచ్ నౌపడ జట్టు సభ్యుడు ముదిలి ఈశ్వరరావుకు అందజేశారు. ఎఫ్ సి సి సభ్యులు కర్రి రాజా, అఖిల్, కర్రి శివ, గిరి, కంబాల కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోత....ఉక్కపోత

- ఒకపక్కభానుడి ప్రతాపం ఇంకోపక్క విద్యుత్ శాఖ అధికారులతోహడలెత్తి పోతున్న ప్రజలు



విశాలాంధ్ర-కోటబొమ్మాళి: వేసవి కాలం వస్తే చాలు విద్యుత్ కోతలతో జనం ఉక్కిరి బిక్కిరి కావాల్సిందే. మరోపక్కవేసవి తాపంతో అల్లాడుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా కరెంటు కోత విధిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉష్ణోగ్రతలు మాత్రం 42 డిగ్రీలు నమోదవుతున్నాయి. మరో పక్క వడగాడ్పులకు ప్రజలు బయటకు రాలేని పరిస్థి తులు. అత్యవసరం అయితే తప్ప బయటకు రాకూడదని అధికారులు చెబుతున్నారు. కోట బొమ్మాళి మండలంలో ఒక పక్క విద్యుత్ అధికారుల అప్రకటిత విద్యుత్ కోతతో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. మరోపక్కభానుడి ప్రతాపంవలన ఇటు బయట ఉండలేక.. అటు ఇంటిలో ఉండలేక ప్రజలు చిన్నపిల్లలు, వృద్ధులు నానా హైరానా పడు తున్నారు. మండల పరిధిలో 5రోజులనుండి ఏదో ఒకప్రాంతంలో రెండుగంటల విద్యుతోత విధిస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తోందని విద్యుత్ కార్యాలయానికి ఫోన్ చేస్తే ఫోన్ రింగ్ అయినా బదులు ఇచ్చేవారు ఉండరు. చాలా సేపు ఎంగేజ్ కాల్ ఫార్వడ్ వచ్చినతరువాత అవతల వ్యక్తి ఫోను లిఫ్టచేసి కరంటు ఎందుకు తీశారో.. ఎప్పుడు ఇస్తారో అన్న సమాధానంకూడా ప్రజలకు చెప్పకపోవడం చాలా శోచనీయం. కోటబొమ్మాళి మండలంలో హరిశ్చంద్రపురం, నిమ్మాడ, తిలారు, కొత్తపల్లి, కొత్తపేటతో పాటు పలు ప్రాంతాలల్లో పగలు రాత్రి అనే తేడాలేకుండా విద్యుత్ కోత విధిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. 42 డిగ్రీల ఉష్ణోగ్రతలో ప్రజలు వేడిగాలిలో వచ్చే ఫ్యాన్ల కింద సేద తీరుదామంటే కరెంటు ఉండదు బయటకు వెళ్లాలంటే వడదెబ్బ ఎక్కడ తగులుతుందో అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాలల్లో వృద్ధులు దీర్ఘకాలిక రోగాలతో ఉన్నవారు ఎండబారినపడి అవస్థలు పడుతున్నారు. పలువురు తమ ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వేసవికాలంలో 44డిగ్రీలవరకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాదృష్ట్యా వేడి గాలులు ఉదయం నుండి ప్రారంభమవుతున్నాయి. నిత్యం వాతావరణ పరిశోధనాశాఖ హెచ్చరికలు జారీచేస్తూనే ఉంది. ఎండలో తిరిగితే ప్రమాదమే ...! ఎండలో తిరగడం వల్ల ప్రాణాలకు పెనుప్రమాదం ఉందనివైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండలో ఎక్కువ సేపు తిరిగితే వడదెబ్బ తగులుతుందని తలతిరగడం వికారం గుండెవేగంగా కొట్టుకోవడం చెమటలు ఎక్కువగా పట్టణం నాలుక పొడిబారుతుంది. మూత్రవిసర్జన తరచుగా రావడం లక్షణాలు కనిపిస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వీలైనంత వరకు ద్రవపదార్థాలు తాగాలని ముఖ్యంగా నీరు ఉప్పు నిమ్మకాయరసం తీసుకోవాలని వడదెబ్బ తగిలినవెంటనే తడిగుడ్డతో శరీరం తుడవాలని వైద్యులు చెబుతున్నారు.

నిస్పక్ష సేవ ఉత్తమం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సచివాలయాలు, వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ వర్గ బేధం లేకుండా నిస్పక్షపాతంగా సేవలందించడం ద్వారానే ప్రజలకు మేలు కల్గుతాదని 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ళ దిలీప్ అన్నారు. ఇటీవల ప్రభుత్వం వాలంటీర్లకు ప్రకటించిన వివిధ అవార్డుల్లో ఫకీర్‌పేట సచివాలయం పరిధి వాలంటీర్‌కు సేవా వజ్ర అవార్డు దక్కడం పట్ల ఆయన హర్షాన్ని వ్యక్తం చేసి అభినందించారు. నియోజకవర్గ స్థాయిలో ఐదుగురికి సేవా వజ్ర అవార్డు ప్రకటించగా అందులో మున్సిపాలిటీ పరిధి ఫకీర్‌పేట సచివాలయానికి చెందిన వాలంటీర్ యర్ర అప్పారావు తన పనితనంతో స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ నేపధ్యంలో మంగళవారం సచివాలయంలో అతనితో పాటు ఇతర వాలంటీర్లను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించగా వార్డు కౌన్సిలర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సచివాలయం పరిధిలో ఏడాది పూర్తి చేసుకున్న ప్రతీ వాలంటీర్‌కు సేవా మిత్ర అవార్డులు రావడం అభినందనీయమని, అన్ని వర్గాల వారికి మరిన్ని విస్తృతమన సేవలు అందివ్వడంలో తన సహకారం ఉంటుందని తెలిపారు. సచివాలయం అడ్మిన్ కనకరత్నం, వెల్ఫేర్ అసిస్టెంట్ ఊర్వశి, డాటా ఆపరేటర్ ప్రదీప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలపై నిరసన

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రాష్ట్రంలో వై.సి.పి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ప్రజల నెత్తిన విపరీతమైన భారీలు మోపుతుందని, విద్యుత్ బిల్లులు యద్దేచ్ఛగా పెరిగి ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు గళమెత్తారు. విద్యుత్ ఛార్జీల బాదుడును నిరశిస్తూ పట్టణ, మండల పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అక్కడి అధికారులతో పాటు తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తక్షణం తగ్గించి ప్రజలకు ఉపసమనం కల్గించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కాళ్ళ ధర్మారావు, నందిక జానకిరావు, కౌన్సిలర్లు కాళ్ళ దిలీప్, ఆశి లీలారాణి, మాజీ ఎమ్పీపి దక్కత డిల్లీరావు, మాజీ ఏ.ఎం.సి చైర్మన్ సాడి సహదేవ్, బత్తిన క్రిష్ణయ్య, జిల్లా మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు ఎస్డీ జిలానీ, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్, బోర ప్రసాద్, బి.లోహిదాసు, ఎమ్పీటీసి కాళ్ళ గోపి, దడ్డ గిరీష్, పరశు రాం, జె.సంతోష్, వి.సంతోష్, సుభాష్ రౌళా తదితరులు పాల్గొన్నారు.